ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.30.12.24 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర బడ్జెట్ కి ముందు జరిపే సంప్రదింపుల్లో భాగంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతరామన్ ఈ రోజు వాణిజ్య, వ్యాపార రంగ ప్రముఖులతో సమావేశమౌతారు.
2. మన దేశంలో రక్షణ ఉత్పత్తి ఈ ఏడాది రికార్డు స్థాయిలో లక్షా 26 వేల 887 కోట్ల రూపాయలకు పెరిగిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలియచేసింది.
3. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో తొలిసారిగా స్పేస్ డాకింగ్ ప్రయోగంలో భాగంగా ఈ రోజు రెండు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రయోగించనుంది.
4. భారత ఆస్ట్రేలియా జట్ల మధ్య మెల్బోర్న్ లో జరుగుతున్న నాలుగో క్రికెట్ టెస్ట్ ఆట చివరి రోజున ఈ వేళ భారత జట్టు 340 పరుగుల విజయ లక్ష్యాన్ని చేదిస్తోంది.

------------------------

**NIRMALA SITHARAMAN:** కేంద్ర బడ్జెట్ కి ముందు జరిపే సంప్రదింపుల్లో భాగంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు వాణిజ్య పారిశ్రామిక వ్యాపార

రంగ ప్రముఖులతో సమావేశం అవుతారు ఈ సమావేశం సందర్భంగా వినియోగాన్ని పెంచేందుకు తీసుకోవలసిన చర్యల గురించి వాణిజ్య రంగ ప్రముఖులు సూచనలు చేయవచ్చునని తెలుస్తోంది. స్థూల జాతీయోత్పత్తి పెరుగుదలలో అత్యధిక భాగమైన వినియోగాన్ని పెంచడం ద్వారా మనదేశంలో అధిక అభివృద్ధి రేటు సాధించవచ్చునని వారు ఆర్థిక మంత్రికి సూచించే అవకాశం ఉంది. ప్రతి ఏడాది వార్షిక బడ్జెట్ సమర్పణ కి ముందు ఆర్థిక మంత్రి వివిధ వర్గాల ప్రతినిధులతో ముందస్తు సంప్రదింపులు జరుపుతారు. 2025 26 బడ్జెట్లో చేర్చే అంశాల పైన వ్యవసాయం పరిశ్రమలు సాంకేతిక పరిజ్ఞానం మొదలైన రంగాల నుంచి ఆర్థిక మంత్రి సలహాలు సూచనలు స్వీకరిస్తున్నారు.

**NSD**

---------------------------------

**AMIT SHAH-GUJARAT:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు గుజరాత్ సందర్శిస్తారు. అసురలో శ్రీ ధరంపూర్ తీర్థంలో శ్రీమద్ రాజా చంద్ర ఆశ్రమంలో వార్షికోత్సవానికి ఆయన హాజరవుతారు. రాజా సభ గృహంలో మహా మస్తకాభిషేక కార్యక్రమానికి అమిత్ షా హాజరుకానున్నారు.

**NSD**

---------------------------

**JAISHANKAR – QATAR:** విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జయశంకర్ ఈరోజు నుంచి మూడు రోజులపాటు ఖతార్ లో అధికార పర్యటన జరపనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఖతార్ ప్రధానమంత్రి విదేశాంగ మంత్రి

అయిన షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రెహమాన్ బిన్ జస్సీమ అల్ తనితో సమావేశం అవుతారు. విదేశీ వ్యవహారాల మంత్రి పర్యటన వల్ల రాజకీయ వాణిజ్య పెట్టుబడి ఇంధన భద్రత సాంస్కృతిక ప్రజా సంబంధాలతో సహా ద్వైపాక్షిక సంబంధాల్లో అన్ని అంశాల సమీక్ష జరుగుతుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇద్దరు నాయకులు ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలపై కూడా చర్చలు జరుపుతారు.

**NSD**

------------------------------------

**YEAR ENDER- DEFENCE:** ఈ ఏడాది మనదేశంలో రక్షణ ఉత్పత్తి రికార్డ్ స్థాయిలో 1,26,887 కొట్ల రూపాయలకు పెరిగింది అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రక్షణ ఉత్పత్తిలో 16.7% మేరకు పెరుగుదల సాధించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. రక్షణ ఎగుమతులు 2023-24 సంవత్సరంలో రికార్డ్ స్థాయిలో 21 వేల ఎనభై మూడు కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 32 1/2% ఎక్కువ. గడచిన సంవత్సరంలో రక్షణ రంగంలో భారత చైనాలు గణనీయమైన ప్రగతి సాధించాయని వాస్తవాధీన రేఖ వెంబడి కొన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితిని యథాస్థితికి పునరుద్ధరించాలని అంగీకరించాయి అని కూడా రక్షణ మంత్రి శాఖ తెలియజేసింది. రెండు దేశాలు వివిధ అంశాలపై గల అభిప్రాయ భేదాల పరిష్కారం కోసం దౌత్య సైనిక స్థాయిలో చర్చలు జరుపుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రోసెన్సిస్ గత అక్టోబర్లో గుజరాత్ లోని వడవదరాలు

టాటా విమాన సముదాయాన్ని ప్రారంభించారు. సి 295 రవాణా విమానాన్ని తొలిసారిగా మనదేశంలో తయారు చేసేందుకు ఈ కర్మాగారం ప్రారంభోత్సవం జరిగింది. గత ఏడాది కాలంలో నాలుకలక్షల ఇరవై రెండు వేల కోట్ల రూపాయలు విలువచేసే రక్షణ కొనుగోళ్లకు ఆమోదం తెలియచేశారు.

**NSD**

------------------------

**FPIs:** డిసెంబర్ మాసంలో ఇంతవరకు విదేశీ పెట్టుబడిదారులు భారత్ పెట్టుబడి మార్కెట్లలో 22 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టారు విదేశీ సంస్థ గత పెట్టుబడిదారులు ఈక్విటీ మార్కెట్లలో 16,675 కోట్ల రూపాయలు రుణ మార్కెట్లలో 5352 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టినట్లు డిపాజిట్రీల గణాంకాలు తెలియచేస్తున్నాయి. గత కొద్ది నెలల్లో భారీగా ఉపసంహరణ జరిపిన అనంతరం ఈ కొత్త పెట్టుబడులు వచ్చాయి. అక్టోబర్లో 94 వేల 15 కోట్ల రూపాయల వరకు సంస్థ గత పెట్టుబడిదారులు ఉపసంహరించినప్పటికీ సెప్టెంబర్ లో 9 నెలల్లోని అత్యధికంగా 57,724 కోట్ల రూపాయల మేరకు పెట్టుబడి పెట్టారు.

**NSD**

------------------------

**ISRO – SPADEX:** అంతరిక్షంలో అంతరిక్ష నౌకల డాకింగ్, అన్ డాకింగ్ జరిపేందుకు సంబంధించి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేపట్టనున్న కీలక ప్రయోగంలో భాగంగా ఈరోజు రెండు ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగిస్తుంది. శ్రీహరికోట నుంచి ఈ రాత్రి ప్రయోగించే ఈ రెండు ఉపగ్రహాలు కక్ష్యలో రెండు అంతరిక్ష

నౌకలను జోడించే ప్రక్రియ అయిన స్పేస్ డాకింగ్ కు తోడ్పడతాయని ఇస్రో తెలియజేసింది. ఎటువంటి సాంకేతిక జోక్యం అవసరం లేకుండా కక్ష్యలో రెండు ఉపగ్రహాలు లేదా అంతరిక్ష నౌకలను జోడించే ప్రక్రియను డాకింగ్ అంటారు. మన దేశానికి చెందిన పిఎస్ఎల్వి రాకెట్ ఈ రెండు ఉపగ్రహాలను 476 కిలోమీటర్ల వలయ కక్ష్యలో పెట్టి జనవరి మొదటి వారంలో స్పేస్ డాకింగ్ ఎక్స్పరిమెంట్ స్పెడ్ ఎక్స్ కు మార్గం సుగమం చేస్తుంది. దీంతో భవిష్యత్తులో భారత అంతరిక్ష అన్వేషణలో కీలకమైన ఘట్టం ప్రారంభమవుతుందని చంద్రుడి నుంచి భూమి పైకి మట్టి రాళ్లు మొదలైనవి సేకరించి తీసుకుని రావడం, భారతీయ అంతరిక్ష స్టేషన్ ఏర్పాటు, చంద్రుడి పైకి మనిషిని పంపడం వంటి అనేక అంతరిక్ష ప్రయోగాలకు ఇది వీలు కల్పిస్తుందని భావిస్తున్నారు. ఇంతవరకు అమెరికా రష్యా చైనా మాత్రమే స్పేస్ డాకింగ్ సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించాయి. కక్ష్య లో ఉన్న రెండు ఉపగ్రహాల మధ్య విద్యుత్ బదిలీకి సంబంధించి కూడా స్పెడ్ ఎక్స్ ప్రదర్శనలో ప్రయోగం చేయనున్నారు. భవిష్యత్తులో ఈ విద్యుత్ బదిలీ సజావుగా జరగడం కూడా అత్యంత కీలకమని ఇస్రో తెలియజేసింది.

**NSD**

----------------------------

**JAISHANKAR PLANE CRASH:** దక్షిణ కొరియాలోని మువాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ జయశంకర్ సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దక్షిణ

కొరియాలో జరిగిన విమాన ప్రమాదంలో మృతుల సంఖ్య 179కి పెరిగింది. విమానంలో ప్రమాదం సమయానికి 181 మంది ఉన్నట్లు తెలుస్తోంది. జేజు ఎయిర్ విమాన సంస్థకు చెందిన ఈ విమానంలో 175 మంది ప్రయాణికులు నలుగురు సిబ్బంది మరణించినట్లు నిర్ధారించారు. ఈ విమాన ప్రమాదం నేపథ్యంలో జనవరి 4వ తేదీ వరకు దక్షిణ కొరియాలో జాతీయ సంతాపదినాలు ప్రకటించారు. బోయింగ్ సెవెన్ త్రి సెవెన్ విమానం నిన్న ఉదయం బ్యాంకాక్ నుంచి మువాన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వస్తుండగా కూలిపోయినట్లు తెలుస్తోంది. ఘటన స్థలం నుంచి బ్లాక్ బాక్సులు స్వాధీనం చేసుకుని ప్రమాదానికి కారణాలను నిర్ధారించేందుకు ప్రయత్నిస్తున్నారు. విమానం రన్వే దాటి గోడకు కొట్టుకుని దగ్ధం అయినట్లు తెలుస్తోంది.

**NSD**

---------------------------

**JIMMY CARTER DEATH:** అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ నిన్న రాత్రి మరణించారు, ఆయన వయస్సు 100 సంవత్సరాలు. భారతదేశం సందర్శించిన మూడవ అమెరికా అధ్యక్షుడైన జిమ్మీ కార్టర్ అతి సుదీర్ఘకాలం జీవించిన ఏకైక అమెరికా అధ్యక్షుడిగా ఘనత సాధించారు. కొద్దికాలంగా చర్మం క్యాన్సర్ తో బాధపడుతున్న జిమ్మీ కార్టర్ ఆసుపత్రిలో చికిత్స నిలుపు చేసి ఇంట్లోనే ఉన్నారని కార్టర్ సెంటర్ అట్లాంటాలో తెలియజేసింది. డెమొక్రటిక్ పార్టీ నాయకుడైన జిమ్మీ కార్టర్ 1977 నుంచి 1981 వరకు అమెరికా అధ్యక్షుడిగా ఉన్నారు. 2002లో ఆయనకు నోబెల్ శాంతి పురస్కారం లభించింది.

**NSD**

-----------------

**SANTOSH TROPHY:** సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో భాగంగా ఫస్ట్ మా బెంగాల్ నిన్న క్రితం సారి ఛాంపియన్ సర్వీసెస్ జట్టును నాలుగు రెండు గోల్స్ తేడాతో ఓడించింది హైదరాబాదులోని జిఎంసి బాలయోగి స్టేడియంలో నిన్న తొలి సెమీ ఫైనల్ జరిగింది ఫస్ట్ మొబైల్ జట్టు ఫైనల్ లోకి ప్రవేశించడం ఇది 47వ సారి కాగా బెంగాల్ జట్టు రికార్డ్ స్థాయిలో 32 సార్లు ట్రోఫీ గెలుచుకుంది రెండవ సెమీఫైనల్ లో కేరళ మణిపూర్ పైన ఐదు ఒకటి తేడాతో విజయం సాధించింది.

**NSD**

-----------------------------

**CRICKET - BGT TEST-DAY 5**: భారత ఆస్ట్రేలియా జట్ల మధ్య బార్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం మెల్బోర్న్ లో జరుగుతున్న నాలుగవ క్రికెట్ టెస్ట్ ఆట చివరి రోజున ఈరోజు 340 పరుగుల విజయ లక్ష్యాన్ని చేదించేందుకు భారత్ బ్యాటింగ్ చేస్తోంది. కడపటి వార్తలు అందేసరికి మూడు వికెట్ల నష్టానికి 33 పరుగులు చేసింది.

**NSD**

-------------------------

**SHUKLA** **MP-I** **30.12.2024**

**NIRMALA SITHARAMAN**

Finance Minister Nirmala Sitharaman will hold pre-Budget consultations with trade and industry leaders today. During the meeting, India Inc is now expected to pitch for measures to boost consumption, which is the largest component of GDP, to support high growth.

**CB/NET/0400**

**SHUKLA MP-II 30.12.2024**

**JAISHANKAR - QATAR**

External Affairs Minister Dr. S. Jaishankar will be on a three day official visit to Qatar from today. During the visit, he will meet the Prime Minister and Foreign Minister of Qatar Sheikh Mohammed bin Abdulrahman bin Jassim Al Thani. In a statement, External Affairs Ministry said, the visit will enable both sides to review various aspects of bilateral relations, including political, trade, investment, energy, security, cultural, and people-to-people, as well as the regional and international issues of mutual interest.

**CB/DIPENDRA/MAIL/0356**

**SHUKLA MP-I 30.12.2024**

**AMIT SHAH-GUJARAT**

Union Home Minister Amit Shah will visit Gujarat today. Mr Shah will be on a day-long visit to the state to attend the annual function of the Shrimad Rajchandra ashram at Shri Dharampur Tirth in Asura, Gujarat during which he will participate in Mahamastakabhisheka ceremony at Raj Sabhagruh.

**CB/NET/0408**

**SHUKLA MP-I 30.12.2024**

**ISRO - SPADEX**

Indian Space Research Organisation (ISRO) will launch two satellites tonight from Sriharikota to demonstrate docking and undocking of

spacecraft in orbit, which will make India the fourth country in the world to achieve the feat. ISRO's warhorse rocket Polar Satellite Launch Vehicle (PSLV) will place the two satellites -- SDX01 and SDX02 -- in a 476-km circular orbit and attempt the Space Docking Experiment (SpaDEx) in the first week of January. The SpaDEx mission is expected to be a stepping stone for India's future endeavours in space exploration which include getting rocks and soil from the moon on Earth, the proposed Bharatiya Antariksha Station and landing an astronaut on the lunar surface. Only the US, Russia and China have mastered space docking technologies. The secondary objective of the mission includes demonstration of the transfer of electric power between the docked spacecraft, which is essential for future applications such as in-space robotics; composite spacecraft control and payload operations after undocking. The SDX01 satellite is equipped with a High Resolution Camera (HRC) and SDX02 has two payloads -- Miniature Multispectral (MMX) payload and Radiation Monitor (RadMon). ISRO said these payloads will provide high-resolution images, natural resource monitoring, vegetation studies and on-orbit radiation environment measurements which have numerous applications. The PSLV-C60 mission also carries 24 payloads from various ISRO labs, private start-ups and educational institutions for carrying out experiments in space. PS4-Orbital Experiment Module (POEM) provides an opportunity for the scientific community to carry out certain in-orbit microgravity experiments for an extended duration of up to three months using the platform, which otherwise would end up as space debris immediately after the mission objective of injecting the primary payloads of the mission.

**CB/Various Sources/0350**

**SHUKLA MP-II 30.12.2024**

**JIMMY CARTER DEATH**

Former U.S. President Jimmy Carter passed away last night at his home in Plains, Georgia, at the age of 100. He was the oldest living President of all time and the third U.S. President to visit India.

Mr. Carter had been suffering from an aggressive form of melanoma, a skin cancer, with tumors that had spread to his liver and brain. He had stopped medical treatment and was receiving hospice care at home. His death was announced by the Carter Center in Atlanta.

A Democrat, former President Carter served one term from 1977 to

1981. After his presidency, he carved out an extraordinary post-presidency life and was awarded the Nobel Peace Prize in 2002.

**MANIK/IANS/0548**

**JEETENDRA:MS NP-I 29.12.2024**

**JAISHANKAR PLANE CRASH**

External Affairs Minister Dr S Jaishankar has expressed sadness at the tragic airplane crash at the Muan international airport in South Korea. In a social media post, Dr Jaishankar extended his condolences to the bereaved families. He said his thoughts are with the people of South Korea at this difficult time.

**Suparna/Mail/2334 hrs**

**JEETENDRA NP-II 29.12.2024**

**SANTOSH TROPHY**

In Football, West Bengal knocked out defending champion Services 4-2 in the semifinal of the Santosh Trophy national football championship at the GMC Balayogi Stadium in Hyderabad today. This is Bengal's 47th entry into the final and it has won the trophy a record 32 times. In the second semifinal, Kerala outplayed Manipur with a 5-1 win to make it to the final. This was the 16th time Kerala entered the final. West Bengal will take on Kerala in the final of the 78th National Football Championship at the GMC Balayogi Stadium in Hyderabad on Tuesday at 7:30 pm.

**NET/2332HRS**

**SHUKLA MP-II 30.12.2024**

**CRICKET - BGT TEST-DAY 5**

In Cricket, India were ________ for ________ in their second innings against Australia while chasing a target of 340 runs on the fifth and final day of the fourth Test of the Border-Gavaskar Trophy in Melbourne, when reports last came in.

Earlier, Australia were bundled out for 234 runs after resuming their second innings at the overnight score of 228 for nine this morning. Jasprit Bumrah was the standout performer for the visitors, taking five wickets.

For the hosts, Nathan Lyon and Scott Boland added 61 runs for the last wicket, significantly inflating Australia's lead to 339 runs.

The five-match series is currently tied at 1-1.

**MANIK/NET/0453**

**SHUKLA MP-I**
**30.12.2024**

**FPIs**

Foreign investors pumped in over 22,000 crore rupees into the Indian capital markets so far in December. As per the depositories data, the foreign portfolio investors or FPIs, pumped in 16,675 crore rupees into the Indian equities markets and 5,352 crore rupees into the debt market, taking the total net investment into the Indian capital markets to 22,027 crore rupees.

This comes after heavy outflows in the last few months. The overseas investors pulled out 21,612 crore rupees from equities markets in November and 94,017 crore rupees in October. Interestingly, September had marked a nine-month high for FPI inflows in equities, with an investment of 57,724 crore rupees.

So far this year, FPIs have made a net investment of 1,656 crore rupees into equities and 1,12,410 crore rupees into the debt markets, taking the total investment into the Indian capital markets to nearly 1.1 lakh crore rupees in 2024.

**CB/SATYAM/MM/0450**

**SHUKLA MP-I 30.12.2024**

**YEAR ENDER- DEFENCE**

Akashvani News brings you glimpses of 2024 in its special Year-Ender series. This year witnessed some path-breaking achievements and breakthroughs as Ministry of Defence marched ahead to make India a strong, secure, self-reliant and prosperous nation. Our correspondent takes a look at some of the major highlights of 2024.

**(VC- ENGLISH SUPARNA/HIN DIPENDRA in NETIA)**

***This year, India and China achieved a broad consensus to restore the ground situation in certain areas along the Line of***

***Actual Control. Both countries had been holding talks at diplomatic and military levels to resolve the differences in some areas along the LAC. Defence production went up to a record-high figure of one lakh 26 thousand 887 crore rupees. This reflects a growth of 16.7 percent over the defence production of previous financial year. Defence exports touched a record 21 thousand 83 crore rupees in 2023-24, which is a growth of 32.5 percent over the previous fiscal. In October, Prime Minister Narendra Modi and Spanish President Pedro Sanchez jointly inaugurated the TATA Aircraft Complex for manufacturing of C-295 transport aircraft in Vadodara, Gujarat. To provide substantial boost to the Indian defence industry and reduce foreign spending significantly, India approved defence acquisitions amounting to 4.22 lakh crore rupees. Indian Light Tank Zorawar' has achieved a major milestone by firing a number of rounds at different ranges at an altitude of more than 4200 m with consistently accurate results.***

**CB/Suparna/Akshit/0344**